ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్
- 'ప్రజావాణి'కి 70 ఫిర్యాదులు

కామారెడ్డి, నవంబర్ 25 : ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆయా శాఖల అధికారులకు సూచించారు. కామారెడ్డి సమీకృత కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణిలో భూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వచ్చే ఫిర్యాదులను రెవెన్యూ అధికారులు తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజావాణిలో 70 వినతులను స్వీకరించామని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

క్రషర్‌ను తొలగించాలని ఫిర్యాదు..

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 25 : పిట్లం మండల కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో రెండు ఫిర్యాదులు వచ్చాయని తహసీల్దార్ వేణుగోపాల్ తెలిపారు. మండలంలోని గోద్మెగాం గ్రామ శివారులో ఉన్న సిద్ధి వినాయక స్టోన్ క్రషర్‌తో కారెగాం, గోద్మెగాం పరిసర ప్రాంతాల ప్రజలకు చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని ఫిర్యాదు చేశారు. చుట్టు పక్కల ఉన్న భూములు సారవంతం కోల్పోతున్నాయని, క్రషర్‌తో వచ్చే దుమ్ముతో ప్రజల ఆరోగ్యం దెబ్బతింటున్నదని, పంటలు నష్టాపోతున్నామని సిద్ధి వినాయక క్రషర్‌ను తొలగించాలని రెండు గ్రామ ప్రజలు ఫిర్యాదు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

ప్రజావాణికి ఫిర్యాదులు నిల్

లింగంపేట/నాగిరెడ్డిపేట, నవంబర్ 25: లింగంపేట తహసీల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ఒక్క ఫిర్యాదు రాలేదని తహసీల్దార్ నరేందర్‌గౌడ్ తెలిపారు. ట్రాన్స్‌కో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఫిర్యాదులు రాలేదని ఏఈ సాయినాథ్ తెలిపారు. నాగిరెడ్డిపేట తహసీల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి ఒక్క ఫిర్యాదు కూడా రాలేదని తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు.

విద్యార్థులకు పండ్లు పంపిణీ

బోర్లం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాన్సువాడ రూరల్, నవంబర్ 25 : బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 29న దీక్షా దివస్‌ను విజయవంతం చేయాలని కోరుతూ బాన్సువాడ మండలం బోర్లం ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో బీఆర్ఎస్ నాయకులు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు మమ్మయి లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర సాధనలో అత్యంత కీలకమైన ఘట్టంగా దీక్షా దివస్ నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నల్లోల్ల సాయిలు, రాజ్‌కుమార్, రాజశేఖర్, విష్ణువర్ధన్, దిలీప్, సిద్దూ, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

స్త్రీలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు

జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్. వీఆర్ఆర్ వరప్రసాద్

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డాక్టర్ సీహెచ్.వీఆర్ఆర్ వరప్రసాద్

కామారెడ్డి, నవంబర్ 25 : నేటి సమాజంలో స్త్రీలు అనేక సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యాపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ డాక్టర్ సీహెచ్. వీఆర్ఆర్ వరప్రసాద్ అన్నారు. కామారెడ్డి జిల్లా న్యాయసేవాధికార సంస్థ, వరల్డ్ ఎన్‌జీవో ఆధ్వర్యంలో అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గృహ హింస, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఎక్కువ అవుతున్నాయని చెప్పారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి సుధాకర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి దీక్ష, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ గౌడ్, జిల్లా కోర్టు సూపరింటెండెంట్ వెంకట్ రెడ్డి, భుజంగరావు, శ్రీధర్, చంద్రసేన్ రెడ్డి, వర్డ్ సభ్యులు రాణి, రమేశ్, ఇస్రో ఎన్‌జీవో, సఖీ కేంద్రం ప్రొఫెసర్ అంజనేయులు, సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ సౌత్ క్యాంపస్, నాగరాజు, హెచ్ ఐవీ డిపార్ట్‌మెంట్, షీ టీం సౌజన్య, న్యాయవాదులు సురేశ్, మోహన్ రావు, షబానా, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నిందితుల అరెస్ట్

కామారెడ్డి, నవంబర్ 25 : హత్యచేసి దొంగతనం చేసిన కేసుల్లో నిందితులను అరెస్టు చేసినట్లు కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు తెలిపారు. జిల్లా కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. భిక్కనూర్ మండలం కంచర్ల గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ భూమిలో బలేముల సుగుణ(56) పని చేస్తున్నది. అదే గ్రామానికి చెందిన దండుగుల నవీన్, అల్లెపు ప్రసాద్, అల్లెపు సాలవ్వలు సుగుణ మెడలో సుమారు మూడు తులాల బంగారు పుస్తెలతాడును దొంగిలించి, వారు తెచ్చుకున్న రాడుతో కొట్టి హత్య చేశారు. హత్య, దొంగతనం కేసును ఛేదించిన భిక్కనూరు సీఐ సంపత్ కుమార్, కామారెడ్డి సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, సీసీఎస్ సిబ్బంది, భిక్కనూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ సాయికుమార్, సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ సదయ్య, రాజాగౌడ్, గడ్డం నరేశ్, శ్రావణ్ కుమార్‌ను ఎస్పీ సింధూశర్మ అభినందించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

కామారెడ్డి రూరల్, నవంబర్ 25 : కామారెడ్డి మండలం దేవునిపల్లి పీఎస్, చిన్నమల్లారెడ్డి రెవెన్యూ పరిధిలోని గురురాఘవేంద్ర కాలనీలోని ఓ ఇంట్లో శనివారం చోరీ జరిగినట్లు ఎస్సై రాజు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. వేరేవుల మల్లేశం కుటుంబ సభ్యులతో కలిసి శనివారం జనగామలో పెండ్లికి వెళ్లారు. హైదరాబాద్‌లో ఉంటున్న రెండో కుమారుడు డేవిడ్ వద్దకు తండ్రి మొగులయ్య పని నిమిత్తం వెళ్లి సోమవారం తిరిగి చూసేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఒకటిన్నర తులాల బంగారం, వెండి, కొంత నగదు ఎత్తుకెళ్లారు. కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలి

ఎస్పీ సింధూశర్మ

మాట్లాడుతున్న ఎస్పీ సింధూశర్మ

కామారెడ్డి, నవంబర్ 25 : పెండింగ్‌లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులను త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో పోలీసు అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలని సూచించారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్ స్టేషన్ మేనేజ్‌మెంట్ తెలిసి ఉండాలన్నారు.

కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. సైబర్ క్రైం, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి, జూదం, అక్రమ ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి ఎస్పీ అవార్డులు అందజేశారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ నరసింహారెడ్డి, డీఎస్పీలు నాగేశ్వర్ రావు, సత్యనారాయణ, శ్రీనివాసులు, డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ మురళి, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

'ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే పతనమే..'

మాచారెడ్డి, నవంబర్ 25 : ఎస్సీ వర్గీకరణను విస్మరిస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పతనం ఖాయమని ఎమ్మార్పీఎస్ కామారెడ్డి జిల్లా పర్యవేక్షకుడు మంథని సామెల్ అన్నారు. మండలంలోని గజ్యానాయక్‌తండా, ఎక్స్‌రోడ్‌లో మాదిగలతో కలిసి సోమవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ అనుబంధ విభాగాల సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్‌రెడ్డికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు రమేశ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మి, బట్ట వెంకట్రాములు, నాగరాజు, లావణ్య, రవి, బాబు, రాంచంద్రం, జాన్, కాశీరాం, విజయ్, దేవరాజు, రామస్వామి, రమేశ్, శ్రీకాంత్, నాగరాజు, సురేశ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

కామారెడ్డి, నవంబర్ 25 : కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో 10వ జిల్లాస్థాయి సబ్ జూనియర్ (అండర్ 8, 10, 12) బాలబాలికలకు రన్నింగ్, త్రో, జంప్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు 500 మందికిపైగా విద్యార్థులు పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చూపిన వారిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. వీరు డిసెంబర్ 1వ తేదీన మంచిర్యాల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, రంగా వెంకటేశ్వర్ గౌడ్, శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం ఏజెన్సీ తొలగింపు

బీబీపేట్, నవంబర్ 25 : బీబీపేట్ మండలంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం మధ్యాహ్న భోజన ఏజెన్సీని తొలగించారు. హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి గత మంగళవారం మండల మధ్యా హ్న భోజనం రివ్యూ కమిటీ పాఠశాలను సందర్శించి విద్యార్థులను విచారించింది. సోమవారం మండల రివ్యూ కమిటీ సమావేశమై పాత ఏజెన్సీని తొలగించి మంగళవారం(నేటి నుంచి) మధ్యాహ్న భోజనం అందించేందుకు తాత్కాలికంగా కొత్త ఏజెన్సీని నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో పూర్ణచందోద్రయకుమార్, ఎంఈవో అశోక్, ఏఏపిసి చైర్మన్ సదాల స్రవంతి, సభ్యులు, ప్రధానోపాధ్యాడు రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.

సింగిల్ విండోలకు తూకం మిషన్లు పంపిణీ

భిక్కనూరు, నవంబర్ 25 : భిక్కనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా మండలంలోని సింగిల్ విండోలకు ధాన్యం కొనుగోలుకు తూకం మిషన్లు పంపిణీ చేసినట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు స్వామి, కాంగ్రెస్ యువజన జిల్లా అధ్యక్షుడు ఇలియాస్, నాయకులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

బరంగేడ్గిలో సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

నస్రుల్లాబాద్, నవంబర్ 25 : బీర్కూర్ మండలం బరంగేడ్గి గ్రామంలో రూ.కోటీ 70 లక్షలతో గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి గ్రామంలోకి వేయనున్న సీసీ రోడ్డు పనులను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి పాల్గొన్నారు.

మాల యువజన సంఘం జిల్లా అధ్యక్షుడి ఎన్నిక

కామారెడ్డి, నవంబర్ 25 : జిల్లా కేంద్రంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం మాల సంఘం రాష్ట్ర నాయకుడు అయ్యల సంతోష్ ఆధ్వర్యంలో మాల సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా వినయ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మాలల హక్కులు, సమస్యలపై పోరాడాలని అన్నారు. డిసెంబర్ 1వ తేదీ హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహ గర్జన సభకు మాలలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు సంతోష్ నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు రతన్ కుమార్, సత్యం, సిద్దార్థ్ రాజ్, ప్రభాకర్, రవి, మోహన్ పాల్గొన్నారు.

రూ.నాలుగు కోట్ల విరాళం

కామారెడ్డి, నవంబర్ 25 : పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విద్యాలయ పరిధిలోని కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల అభివృద్ధికి దొడ్ల డెయిరీ రూ.4 కోట్ల విరాళాన్ని ప్రకటించింది. దీనికి సంబంధించిన దొడ్ల డెయిరీ బోర్డు ఆమోద పత్రాన్ని సంస్థ సీఈవో డీవీకె రెడ్డి, విశ్వ విద్యాలయ ఉపకులపతి, పశు సంవర్ధక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి సవ్యసాచి ఘోష్ సోమవారం అందుకున్నారు. ఈ విరాళం ద్వారా కామారెడ్డి డెయిరీ టెక్నాలజీ కళాశాల భవన మొదటి అంతస్తు నిర్మాణం, ఎన్‌హెచ్ 44 నుంచి కళాశాల వరకు సిమెంట్ రోడ్, కళాశాల నుంచి బాలుర, బాలికల వసతి గృహం వరకు సిమెంట్ రోడ్ నిర్మాణం, కళాశాల భవనానికి మరమ్మతులు, రంగులు వేయడం, ప్రాంగణంలో సుందరీకరణం, మినీ డెయిరీ ప్లాంట్ ఏర్పాటు, ఇతర అసవరమైన పరికరాలను ఏర్పాటు చేయడానికి ఉపయోగిస్తారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ శరత్ పాల్గొన్నారు.

నీలకంఠేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 25 : ఎల్లారెడ్డి పట్టణంలోని నీలకంఠేశ్వరాలయంలో భక్తులు కార్తీక మాస చివరి సోమవారం సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు సంగప్ప సోదరులు స్వామి వారి మూల విగ్రహానికి అభిషేకాలు, నమకం, ఛమకం, రుద్రంతో సహా బిల్వపత్రి, పువ్వులతో పూజలు నిర్వహించా రు. ఆలయానికి వచ్చిన భక్తులతో జలాభిషే కం చేయించారు. మధ్యాహ్నం మంగళహార తి, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమం లో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

సామూహిక సత్యనారాయణ వ్రతాల్లో పాల్గొన్న దంపతులు

నాగిరెడ్డిపేట, నవంబర్ 25 : మండలంలోని చీనూర్ పురాతన వేణుగోపాల స్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ వత్రాలను కార్తీక సోమవారం పురస్కరించుకొని ఆలయ వేద పండితులు గోపాల్ శర్మ, టీటీడీ దేవస్థానం అర్చకులు కృష్ణమాచారి ఘనంగా నిర్వహించారు. సత్యనారాయణ వ్రతంలో 33 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులకు గ్రామస్తులు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు హన్మంత్‌రెడ్డి, బాలయ్య, కాంత్‌రెడ్డి, నారాయణరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, యాదగిరి, కిషన్ పాల్గొన్నారు.

వైభవంగా వీరభద్రస్వామి కల్యాణోత్సవం

మద్నూర్, నవంబర్ 25 : మండలకేంద్రంలోని వీరభద్రేశ్వర స్వామి ఆలయంలో సోమవారం కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి వారి పల్లకీని ఊరేగించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన అగ్నిగుండంలో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అందులో నుంచి నడిచారు. ఈ సందర్భంగా అన్నదానం ఏర్పాటు చేశారు. భక్తులు సంగయ్యప్ప, శివప్ప పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ నమోదు పరిశీలన

పెద్ద కొడప్‌గల్,నవంబర్ 25 : సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా సేకరించిన వివరాలను ఆపరేటర్లు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న ప్రక్రియను ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివరాలను జాగ్రత్తగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎలాంటి పొరపాట్లు, తప్పిదాలకు ఆస్కారం లేకుండా నమోదు చేయాలని సూచించారు. ఆయన వెంట ఏపీవో సుదర్శన్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్
PLOT FOR SALE
★ డివ్‌పల్లి టు ఆర్మూర్ వెళ్లే మెయిన్ రోడ్ నుండి 50 మీటర్ల దూరంలో మార్కెట్ దగ్గర 24x76 = 202 Sq.yads. మరియు 34x27 = 102 Sq.yds. ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 9396411685, 9493984827.
NT-326605
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నాగిరెడ్డిపేట ఎస్సీ హాస్టల్ సందర్శించిన ఏఎస్‌డబ్ల్యూవో

నాగిరెడ్డిపేట ఎస్సీ బాలుర హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఏఎస్‌డబ్ల్యూవో వెంకటేశం

నాగిరెడ్డిపేట, నవంబర్ 25: నాగిరెడ్డిపేట సాంఘిక సంక్షేమ బాలుర వసతిగృహాన్ని సోమవారం రాత్రి జిల్లా అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి వెంకటేశం సందర్శించారు. సోమవారం 'నమస్తే తెలంగాణ' దినపత్రిలో ప్రచురితమైన 'హాస్టల్‌లో అరకొర వసతులు.. విద్యార్థులకు ఇబ్బందులు' అనే కథనం ప్రచురితం కావడంతో.. రాత్రి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని వార్డెన్ రాములుకు సూచించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడారు. హాస్టల్‌లో విద్యార్థులకు డైనింగ్ సరిపడా లేవనే విషయం నమస్తే దినపత్రికలో వచ్చిన వార్త చూశాకే తెలిసిందని, డిసెంబర్ మొదటి వారంలో విద్యార్థులకు సరిపడా డైనింగ్ పంపిస్తామన్నారు. జిల్లాలో 30 ఎస్సీ హాస్టళ్లు ఉండగా.. అందులో సంగం వరకు మినరల్ వాటర్ యూనిట్లు చెడిపోయాయని, ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. త్వరలో టెండర్లు వేసి కొత్త యూనిట్లు మంజూరు చేసి వాటి మెయింటెనెన్స్ రెండేండ్ల వరకు ఇచ్చే వారికే టెండర్లను వేయిస్తామన్నారు. నవంబర్ నుంచి కాస్మోటిక్ ఛార్జీలు రూ.62 నుంచి రూ.200 పెంచి ఇస్తున్నామన్నారు. విద్యార్థులకు హాస్టల్‌లో ఏలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు.

ఎస్సై, కానిస్టేబుల్,హోంగార్డుకు ప్రశంసాపత్రాలు

నిజాంసాగర్ ఎస్సై సుధాకర్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్పీ

నిజాంసాగర్, నవంబర్ 25: కొన్ని రోజుల క్రితం నిజాంసాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ దొంగలను పట్టుకొని రిమాండ్ చేసిన విషయంలో ఎస్సై, కానిస్టేబుళ్లను ఎస్పీ సింధూశర్మ సోమవారం అభినందించారు. ఆ కేసు ఛేదించిన నిజాంసాగర్ ఎస్సై సుధాకర్, కానిస్టేబుళ్లు శ్యామ్, వస్సీని అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బిచ్కుంద, నవంబర్ 25 : విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేస్తూ ఎన్నో కేసులను చాకచక్యంగా పరిష్కరించడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన బిచ్కుంద పోలిస్టేషన్ కానిస్టేబుల్ నదీమ్‌కు సోమవారం ఎస్పీ సింధూశర్మ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నదీమ్‌ను సీఐ జగడం నరేశ్, ఎస్సై మోహన్ రెడ్డి అభినందించారు.

మద్నూర్, నవంబర్ 25 : మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించే బండివార్ గోవింద్‌కు ఉత్తమ హోంగార్డుగా ప్రశంసాపత్రం లభించింది. సోమవారం ఎస్పీ సింధూశర్మ తన కార్యాలయంలో అతడికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. తన విధులను గుర్తించి ప్రశంసాపత్రం అందజేసినందుకు ఆనందంగా ఉందని గోవింద్ ఆనందం వ్యక్తం చేశారు.

పరీక్ష ప్యాడ్ల వితరణ

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 25 : మండలంలోని కాటేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సోమవారం ప్రధానోపాధ్యాయుడు బాలరాజు కూతురు నిహారిక జ్ఞాపకార్థం పదోతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పలకలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ

మద్నూర్, నవంబర్ 25 : డోంగ్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సోమవారం భూమిపూజ చేశారు. గ్రామంలోని అంగన్‌వాడీ భవనం నిర్మాణం, కుర్లా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ప్రతి గామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. నాయకులు రాజు పటేల్, హన్మాండ్లుస్వామి తదితరులు ఉన్నారు.

నూతన పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ..

పెద్ద కొడప్‌గల్, నవంబర్ 25: మండలంలోని జగన్నాథ్‌పల్లి గ్రామంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు జీపీ భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... నూతన భవన నిర్మాణానికి రూ. 20లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులు మంజూరైనట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పంచాయతీ రాజ్ జేఈ శ్రీకాంత్ రెడ్డి, డిప్యూటీ ఇంజినీర్ మధుబాబు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా బాధ్యతల స్వీకరణ

మద్నూర్, నవంబర్ 25: మద్నూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా సోమవారం సౌజన్య బాధ్యతలు చేపట్టారు. ఆమె కార్యాలయంలో ప్రత్యేకపూజలు చేసి, ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు సమక్షంలో బాధ్యతలు తీసుకున్నారు.

భవిష్యత్తు చదువుపై ఆధారపడి ఉంది : ఆర్డీవో

ఎల్లారెడ్డి రూరల్, నవంబర్ 25: మీ భవిష్యత్తు, మీ కుటుంబ భవిష్యత్తు.. మీ చదువుపై ఆధారపడి ఉందని ఆర్డీవో మన్నె ప్రభాకర్ విద్యార్థులకు సూచించారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని ఎస్సీ బాలికల వసతిగృహాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించి, అనంతరం విద్యార్థులతో మాట్లాడారు. కిచన్, స్టోర్ రూం పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. బాలికలతో కలిసి ఆయన అక్కడే భోజనం చేశారు. వసతిగృహంలో ఆర్‌వో వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థులు అడుగగా, ఏర్పాటుకు తనవంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.

'పాతంగల్ కలాన్ ఏజెన్సీ'కి మొదటి బహుమతి

మధ్యాహ్న భోజన నిర్వాహకులకు బహుమతి అందజేస్తున్న డీఈవో రాజు

గాంధారి